రాగం : బిలహరి (29వ మేళకర్త ధీరశంకరాభరణ రాగ జన్యం)
రచన : ఆరుద్ర
సంగీతం : ఘంటసాల
తాళం : చతురస్రజాతి ఏక (క) (త్రిస్రనడక), దాద్రా (హిం)
గానం : ఘంటసాల

# 15. వేదంలా గోదావరి ప్రవహిస్తోంది

ప॥ వేదంలా గోదావరి ప్రవహిస్తోందే
వెన్నెల వలె కృష్ణవేణి విహరిస్తోందే
వేదంలా గోదావరి ప్రవహిస్తోందే చెల్లీ ప్రవహిస్తోందే ॥వేదంలా॥

చ॥1 విశాలాంధ్ర నలుమూలల వైవాహిక వైభోగం
జనుల కనుల వెలుగులలో జాజులు వారెడి రాగం
గెలవేసిన అరటిచెట్లు తీసుకురానా
ఎలమామిడి తోరణాలు కట్టనా ॥వేదంలా॥

చ॥2 గడప మీద చిగురుజల్లు గరిపొడిచెను శోభ
ముంగిట ముత్యాలు నవ్వి రంగవల్లి సుప్రభ
ఏరువాక పడవలా ఎద ఊగిసలాడునే
జోడెద్దుల బండివలె గుండెలొరిగిసాగునే ॥వేదంలా॥

చ॥3 జనావళికి సంతతం సంతోషప్రాప్తి
విశాలాంధ్ర నిండా వైవాహిక దీప్తి
తూత్తారామాదిరిగా తుంగభద్రనాదమే
పొన్నాయికి మల్లే పెన్నానది గానమే ॥వేదంలా॥